క్లుప్తంగా

మున్సిపల్ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ వాసు

మధిర: మధిర మున్సిపాలిటీ పాలకవర్గ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ మొండితోక లత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మధిర ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్కకు అభినందనలు తెలపడంతో పాటు పలు తీర్మానాలను ఆమోదించారు. మధిర సమగ్రాభివృద్ధికి భట్టి సమక్షాన పాలకవర్గం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య సిబ్బంది వేతనాలు చెల్లించాలని కోరుతూ 10వ వార్డు కౌన్సిలర్ మల్లాది ప్రవేశపెట్టిన తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత, కమిషనర్ అంబటి రమాదేవి, మున్సిపల్ ఇంజనీర్ నరేష్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న యాజమాన్యం

సత్తుపల్లిటౌన్: ఇటీవల మృతిచెందిన సత్తుపల్లిలోని ఇండెన్‌గ్యాస్ డెలివరీబాయ్ జొన్నలగడ్డ శ్రీకాంత్ కుటుంబానికి స్థానిక శ్రీవెంకటేశ్వర ఇండెగ్యాస్ యాజమాన్యం చేయూతనందించింది. ఈ మేరకు మంగళవారం శ్రీకాంత్ భార్య, పిల్లలకు నిర్వాహకులు వందనపు సత్యనారాయణ, కోటగిరి సుధాకర్‌బాబు రూ.45వేలు ఆర్థికసాయం అందించారు. చంద్రరావు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం

కల్లూరు రూరల్: మండలంలోని నారాయణపురం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ట్రస్ట్ సభ్యులు పస్నీరు జగన్‌మోహన్‌రెడ్డి, యోగానాంద్, కడలివినీతరెడ్డి మంగళవారం రూ.10 వేల విరాళం అందజేశారు. విద్యార్థులకు క్విజ్‌పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, హెచ్‌ఎం రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరావు, స్వప్న, కల్పన, నుపూర్ పాల్గొన్నారు.

బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో..

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు విద్యా సామగ్రి, బ్యాగులు, బూట్లు, బట్టలకు ప్రతీ నెలా రూ.250 ఆర్థిక సాయం అందజేశారు. సంస్థ పౌండర్ షేక్ చాంద్‌పాషా, సర్పంచ్ ఐలూరి లక్ష్మీ, శీలం శ్రీనివాసరెడ్డి, షేక్ లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.

అల్పాహారానికి వితరణ



నగదు అందజేస్తున్న ఉమాదేవి

వైరా: వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడానికి మంగళవారం మాజీ జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి రూ.16 వేలు ఆర్థికసాయాన్ని హెచ్‌ఎం మాధవరావుకు అందించారు. రామకృష్ణ, రఫీ, నర్సింహారావు, తులసి, సీతారామారావు, భాస్కరరావు, రోజా, మేరీ, నీలవేణి, కవిత, అనితా దేవి పాల్గొన్నారు.

పెనుబల్లి : ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వియంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం ఎస్.సత్యనారాయణ, మిట్టపల్లి కిరణ్‌కుమార్, బండి శ్రీనివాసరావు, చవ్వా మాధవరావు, సురేష్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రామారావు, సైదారావు, సుభాని, వెంకయ్య , లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



సత్తుపల్లి: సత్తుపల్లిలోని వేంసూరురోడ్‌లోని శ్రీమెట్టాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు విశేష పూజలు నిర్వహించగా సత్తుపల్లికి చెందిన కొలికపోగు వెంకటసాయి మణికంఠ, నాగమణి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కాలనేని కాంతారావు, మల్లూరు అంకమరాజు, మందపాటి రవీందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాల్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను గుర్తుచేసుకున్నారు. పలు చోట్ల స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి చెత్తాచెదారం తొలగించి, మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ గాంధీని ఆదర్శంగా తీసుకుని సత్యం, అహింసను పాటించాలన్నారు. దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి తదితరులు



మధిర: సుందరయ్య నగర్‌లో..



పెనుబల్లి : వీయంబంజర్‌లో..



తల్లాడ: నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు



కొణిజర్ల: గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో..



ఎర్రుపాలెంలో..



వేంసూరు: తహసీల్దార్ కార్యాలయంలో..

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు



రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కల్లూరు: 18 ఏళ్లలోపు వారు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. మంగళవారం కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినా లేదా అంగవైకల్యం చెందిన ఆ కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదన్నారు. అనంతరం విద్యార్థులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంవీఐ వెంకటపుల్లయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పత్తిపాటి నివేదిత, ఉపాధ్యాయులు శాలువ కప్పి సత్కరించారు.

కార్యవర్గం ఎన్నిక

సత్తుపల్లి: సత్తుపల్లిలోని ది న్యూ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యావర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిన కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కొండేటి మహేష్, కార్యదర్శిగా కె.నందస్, జాయింట్ సెక్రటరీగా ఎస్‌కె.యాకూబ్, కోశాధికారిగా కాటూరి జయరాజ్‌లను ఎన్నుకున్నారు. మోరంపూడి పాండు, కొలికపోగు సర్వేశ్వరరావు, కొల్లి శ్రీను, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

సత్తుపల్లిరూరల్: కేంద్ర బడ్జెట్‌లో రూ.2.64వేల కోట్లు ఉపాధిహామీ పథకానికి కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సత్తుపల్లిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ననందస్‌రావు, ఎం.శ్రీను, మహాలక్ష్మి, కృష్ణయ్య, వెంకట్రావ్, రత్తమ్మ, నాగమణి, రాజమ్మ పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయండి

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి 15వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలంటూ వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్‌కు కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. కొల్లి రమేష్, మేడిశెట్టి కృష్ణ, రాంబాబు, కృష్ణయ్య, భద్రయ్య, గోపాలరావు, అచ్యుతరావు, మధు, రామకృష్ణ, బాలకృష్ణ, నరేందర్, పుల్లయ్య, జగన్నాథం నరేష్ పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజానికి కృషి



మధిరరూరల్: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీఓ

మధిరరూరల్: ప్రతి ఒక్కరూ కుష్ఠు రహిత సమాజానికి కృషి చేయాలని ఎంపీడీఓ సిలార్ సాహెబ్ కోరారు. మధిర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఫిబ్రవరి 13 వరకు ఇంటింటి సర్వే చేసి లక్షణాలు ఉన్న వారికి తగిన పరీక్షలు చేయించాలని సూచించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. వైద్యులు వీరబాబు, పృథ్వీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించాలి

ఏన్కూరు: సర్పంచుల పదవీ కాలాన్ని పెంచాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఎస్‌కె.లాల్‌వియా కోరారు. మండల కేంద్రంలో మంగళవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి ప నులకు బిల్లులు విడుదల చేయకపోవడంతో సర్పంచులు ఇబ్బందులు పడతున్నారన్నారు. వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, ఆనంద్, నర్సింహరావు, వెంకన్న, పుల్లమ్మ, వీరభద్రం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ముదిగొండ: కల్వరిమాట వ్యవస్థాపకుడు అబ్రహం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని తహసీల్దార్ రామారావు ప్రారంభించారు. ఖమ్మంకు చెందిన ప్రశాంతి, శ్రావణి వైద్యశాల, మీనాక్షి కంటి వైద్యశాలలకు చెందిన వైద్యులు డాక్టర్ కేసోజు భరత్‌బాబు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ చలసాని శ్రావణిలు వైద్యసేలను అందించారు. ఫాస్టర్‌ల సంఘం మధిర నియోజకవర్గ అధ్యక్షుడు దావీదు, ఫాస్టర్‌లు శామ్యూల్, ఎజ్రాలు, జయపాల్ పాల్గొన్నారు.



ముదిగొండ: వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రామారావు

పశు వైద్యశిబిరం

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాలలో మంగళవారం పశు సంవర్ధక శాఖ, పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశువులలో గర్భకోశవ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి శ్రీనివాస్ , సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావులు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ కృత్రిమ గర్భాధారణ రైతులకు కలిగే ఆర్థిక ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మణాచారి, గోపాలమిత్రలు నేలపట్ల వీరబాబు, సుధాకర్, రమేష్‌బాబు,కుదురుపాక యాదగిరి, రాజశేఖర్, కృష్ణయ్య రైతులు పాల్గొన్నారు.

రేపటి నుండి పశు వైద్యశిబిరాలు

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు, తక్కెళ్లపాడు, భీమవరం, గుంటుపల్లి గోపవరం, బనిగండ్లపాడు, రాజులదేవరపాడు, ఇనగాలి, రామన్నపాలెం గ్రామాల్లో గురువారం నుండి వచ్చే నెల 6 వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి కె.వంశీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని జీవాల పెంపకందారులు ఈశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వృత్తి విద్యాకోర్సులతో మెరుగైన ఉపాధి



బహుమతులు అందజేస్తున్న మధుసూదన్‌రావు

సత్తుపల్లి: వృత్తి విద్యా కోర్సుల్లో రాణించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్‌రావు అన్నారు. పట్టణంలోని తేజ ఒకేషనల్, పారామెడికల్ కళాశాలలో మంగళవారం జరిగిన ఫేర్‌వెల్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ జీ.వీ.రెడ్డి, డైరెక్టర్లు పాలా ప్రవీణ్‌రెడ్డి, జి.శ్రీనివాసరావు, ఎం.శ్రీధర్, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.సుబ్బారావు, సీహెచ్.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి 'ఓపెన్' తరగతులు ప్రారంభం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రంలో చదివే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రతి ఆదివారం తరగతులు ప్రారంభమవుతాయని నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని కో–ఆర్డినేటర్ పి.శ్రీనివాస్ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై



బాధ్యతలు చేపడుతున్న ఎస్సై వెంకటేష్

పెనుబల్లి: వీయంబంజర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా కె. వెంకటేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన జి. సూరజ్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొత్తగా ఖమ్మం నుండి ఎస్సై కె. వెంకటేష్ బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్సై కె. వెంకటేష్ సత్తుపల్లి రూరల్ సీఐ సీహెచ్ హనూకును మర్యాదపూర్వకంగా కలిసారు.

బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలి

చింతకాని: బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి వలస వచ్చిన ఒడిశా రాష్ట్ర కూలీల 11 మంది పిల్లల్ని గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. సర్పంచ్ బండి రమాదేవి, ప్రధానోపాధ్యాయులు బాబురావు, పంచాయతీ కార్యదర్శి రాధిక, రామారావ పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

● ఎమ్మెల్యే మట్టా రాగమయి



ఆస్పత్రి రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి: ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మండల పరిధిలోని అడవిమల్లేల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అడవిమల్లేల లంకాసాగర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ రిక్వెస్టు బస్టాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాగమయిని కోరారు. అనంతరం పీహెచ్‌సీ ని సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి ఆస్పత్రి రికార్డులను పరిశీలించి, క్యూబెట్టబీ ఆఫరేషన్లు, ఇన్‌పేషెంట్ల సంఖ్యను పెంచాలని సూచించారు. మందుల స్టోర్‌ను ఆస్పత్రిలోని రక్త పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి, ఆమె కూడా అక్కడే రక్త పరీక్షలు చేయించుకున్నారు. సూరయ్యబంజర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా నవగ్రహాల శంకస్థాపనకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కీసర శ్రీనివాసరెడ్డి, సోమరాజు సీతారామారావు, రాజబోయిన కోటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, చీకటి రామారావు, దొంతు మాధవరావు, గూడూరు మాధవరెడ్డి, వంగా దామోదర్, రామ్‌సింగ్, కేశోతు సురేష్‌నాయక్, యడ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యస్థాపనే లక్ష్యం

● ఎమ్మెల్యే రాందాస్ నాయక్



పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కొణిజర్ల: ప్రజల అభివృద్ధికి పాటు పడే పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మలపల్లి, తీగలబంజరలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాలను ఆయన ప్రారంభించారు. తుమ్మలపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు సర్పంచ్‌లు కమటాల రేణుక, షేక్ అఫ్జల్ బీ, నాయకులు సూరంపల్లి రామారావు, వడ్డె నారాయణరావు, శ్రీనివాసరావు, రాంపూడి రోశయ్య, దొబ్బల సౌజన్య, ఎంపీటీసీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. వెంకిట్యాతండాలో ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామ్ పథకంలో మంజూరైన నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, భజ్యాతండా, పాత కమలాపురంలో పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఎంపీపీ మాలోత్ శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ భూలి, సంధ్యా రాందాస్, గుగులోత్ పద్మా, ధరావాత్ పాండ్యానాయక్, సోనిజామ్లా, సీఐ తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు, ఆర్‌ఐ నర్సింహారావు, బానోత్ దేవ్లానాయక్, పగడాల మంజుల, తలారి చంద్రశేఖర్, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యాప్‌పై శిక్షణ..

కల్లూరు: ఐకేపీ కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం గ్రామ దీపికలకు, సీసీలకు లోకోస్ యాప్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం ఎం.వెంకటరామారావు మాట్లాడుతూ... ప్రతీ గ్రామ సమైక్యలో బ్యాంక్ లింకేజ్ ఇప్పించడం, ఎంసీపీ చేయడం, లోకోస్ యాప్ డేటా ఎంట్రీకి చేయాల్సిన పనులను వివరించారు. ఈ సమావేశంలో సీబీఓ ఆడిటర్ జనార్ధన్ లోకోస్ చేయడంలో సాంకేతిక సహాయం, మెళకువలను వివరించారు. సీసీలు పి.వెంకటేశ్వర్లు, సీహెచ్ శ్యామలాదేవి, వాడపల్లి వెంకట్రావమ్మ, రాధా రుక్మిణి కుమారి, ఎస్‌కె.ఫాతిమా, రాజ్యలక్ష్మి, ఎస్తేరు ఆనందకుమారి, అకౌంటెంట్ అపర్ణలక్ష్మి, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినులకు..

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. 21 సెంచరీ ట్రాన్స్‌ఫరబుల్ స్కిల్స్ అనే కార్యక్రమంపై సీజీసీ కోఆర్డినేటర్ కె.దామోదర్‌రెడ్డి, టాస్క్ శిక్షకుడు బత్తుల ఆంటోనీ డిసౌజాలు విద్యార్థినులకు పలురకాల స్కిల్స్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె మానస, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమితి సమావేశం

ముదిగొండ: ముదిగొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన ఆరోగ్య సమితి సమావేశం మంగళవారం నిర్వహించారు. తహసీల్దార్ రామరావు, ఎంపీడీఓ అశోక్‌కుమార్, వైద్యాధికారిణి అరుణాకుమారి, సీహెచ్‌ఓ దుర్గామల్లేశ్వరి, సీహెచ్‌ఎస్ నాగమణి పాల్గొన్నారు.

సెర్వికల్ కేన్సర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మనోరమ

మధిర: మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మంగళవారం కళాశాలలో సెర్వికల్ కేన్సర్‌పై ప్రముఖ గైనకాలజిస్ట్, రమా మెటర్నిటీ అండ్ జనరల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మనోరమ అవగాహన కల్పించారు. మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఈ మహమ్మారి బారిన పడకుండా చూసుకోవాలని కోరారు.

తరుగు తీయకుండా పత్తి కొనుగోలు చేయాలి

ముదిగొండ: తరుగు తీయకుండా రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం సమీపంలోని ఉషశ్రీ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లను రైతు సంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. పత్తి నాసిరకంగా ఉందని అంటూ క్వింటాళ్ల కొద్ది తరుగు తీస్తున్నారని రైతులు నాయకులకు వివరించారు. కొనుగోలు చేయకుండా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, మండల నాయకుడు కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం



సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

చింతకాని: మండల పరిధిలోని తిరుమలాపురం, రామకృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం సర్పంచ్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోపూరి పూర్ణయ్య మాట్లాడుతూ... ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధి సర్పంచ్‌లు ఎంతో కృషి చేశారన్నారు. సర్పంచ్‌లు బండి రమాదేవి, కన్నెబోయిన కుటుంబరావు, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు రాధిక, సురేష్, ఐకేపీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భట్టికి అభినందనలు

మధిర: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. భట్టి విక్రమార్క ఆ పదవులకే వన్నె తెస్తారని, భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరాలన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



మధిర: సమ్మె నోటీస్ అందజేస్తున్న అంగన్‌వాడీలు



సత్తుపల్లిరూరల్: ఆందోళన నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మధిర: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఐసీడీఎస్ సీడీపీఓ శారదాశాంతికి మంగళవారం ఆ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మండల కన్వీనర్ పడకంటి మురళి, అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు చావా పద్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, సంధ్య, ఉమ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నోటీస్ అందించిన భోజన కార్మికులు..

ఎర్రుపాలెం: సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 16 నుండి దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తాము కూడా సమ్మె చేస్తున్నట్లు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవకర్ణ, మేరిజ్యోతి ఎంఈవో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ త్రివేణికి నోటీసిచ్చారు. సీఐటీయూ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, కార్మికులు తదితరులున్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యాన ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అధికారులకు సమ్మె నోటీసు అందించారు. నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, బస్వయ్య, రామారావు, కార్మికులు మహదేవ లక్ష్మి, వెంకటలక్ష్మి, రహీమున్నీసా, పూచి సీత, సుకుబాయి శాంతమ్మ, శ్రీలక్ష్మి, రాఘవమ్మ పాల్గొన్నారు.